పత్రికా ప్రకటన - 1

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 24.07.2014

ఈ రోజు ఉదయం మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మాసాయిపేట గ్రామ రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద జరిగిన సంఘటనలో గాయపడి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిల్లలను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పరామర్శించారు. గాయపడిన చిన్నారులను చూసి కేసిఆర్ చలించిపోయారు. విషణ్ణ వదనంతో ఆసుపత్రిలో గడిపారు. దీనిని అత్యంత దురదృష్టకరమైన సంఘటనగా పేర్కొన్నారు. పిల్లలకు అందుతున్న వైద్య సేవలను గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎంత ఖర్చయిన సరే ప్రభుత్వమే భరించి విద్యార్థుల ప్రాణాలు కాపాడుతామని ముఖ్యమంత్రి చెప్పారు.

ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ , హోం మంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి, ఎక్సైజు శాఖ మంత్రి పద్మారావు, ఎంపి బూర నర్సయ్య తదితరులను ఆసుపత్రిలో వుండి పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

తల్లిదండ్రులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ముఖ్యమంత్రితో పాటు ఎమ్మెల్యే శ్రీనివాస గౌడ్, ఎమ్మెల్సీలు బి.వెంకటేశ్వర్లు, రాములు నాయక్, డిజిపి అనురాగ్ శర్మ తదితరులు వున్నారు.

---

**సిపిఆర్ఓ టు సిఎం.**